క్లుప్తంగా

సీఎం వైఎస్ జగన్‌పై దాడి దుర్మార్గం

సామాజికవేత్త డాక్టర్ గోళ్లమూడి రాజసుందరబాబు

నెహ్రూనగర్: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి బస్సు యాత్రకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక స్వార్థపరులు ఆయనపై దాడికి పాల్పడ్డారని సామాజికవేత్త డాక్టర్ గోళ్లమూడి రాజసుందరబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు సంక్షేమ పథకాలు అందజేస్తూ రాష్ట్రంలోనే కాక దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఆకర్షిస్తూ వైఎస్ జగన్‌కు వస్తున్న ప్రజాదరణ చూడలేక ఆయనపై దాడికి పాల్పడ్డారని మండిపడ్డారు. నిందితులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

బీసీ రిజర్వేషన్ల అమలులో కేంద్రం విఫలం

నెహ్రూనగర్: బీసీల రిజర్వేషన్లు అమలు చేయడంలో కేంద్రం విఫలం చెందిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక జన సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. బీపీ మండల్ వర్ధంతిని పురస్కరించుకుని రింగ్‌రోడ్డులోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల స్థితిగతులపై అధ్యయనం చేసి 40 అంశాలను ఆనాడు కేంద్రానికి పంపితే ఇంతవరకు అమలు చేయలేదని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం ఇప్పటికైనా బీపీ మండల్ ప్రతిపాదించిన అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ సంఘాల నాయకులు జీఆర్ భగత్ సింగ్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

సెబ్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జాయింట్ కమిషనర్



నగరంపాలెం: మద్యరహిత ఎన్నికల నిర్వహణకు ఆకస్మిక తనిఖీలు కొనసాగించాలని సెబ్ జాయింట్ కమిషనర్ బత్తుల అరుణ్‌రావు అన్నారు. గుంటూరు బ్రాడీపేటలోని గుంటూరు-1 స్టేషన్‌లో శనివారం ఆయన ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. స్టేషన్ పరిధిలోని నేరాలకు సంబంధించి రికార్డులు, పాత కేసులు, బైండోవర్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సందర్భంగా ఆకస్మిక తనిఖీలు, అక్రమ మద్యం నిల్వలు, వాహన తనిఖీలు ముమ్మరం చేయాలని సూచించారు. జాయింట్ కమిషనర్ వెంట సెబ్ జిల్లా ఏఎస్పీ ఎం.వెంకటేశ్వరరావు, సూపరింటెండెంట్ ఎల్.రంగారెడ్డి, ఏఎస్ కృష్ణకిశోర్‌రెడ్డి, గుంటూరు-1 స్టేషన్ సీఐ పి.విజయ్‌కుమార్, హెడ్ క్వార్టర్స్ ఏఈఎస్ జి.నరసింహారావు ఉన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

గుంటూరు ఈస్ట్: విద్యుదఘాతానికి గురై వ్యక్తి మృతిచెందిన సంఘటనపై పట్టాభిపురం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బృందావన్‌గార్డెన్స్‌లోని విజయ కాంప్లెక్స్‌లో లియో గ్లోబల్ సర్వీసెస్ సంస్థ నిర్వహిస్తున్నారు. శుక్రవారం వర్షం కారణంగా విద్యుత్ వైర్లు ఎర్త్ అయ్యాయి. కార్యాలయంలో శనివారం మొదట ఓ ఉద్యోగి ల్యాండ్‌లైన్ ఫోన్ పట్టుకుని స్వల్ప విద్యుదఘాతానికి గురయ్యాడు. విషయం తెలుసుకున్న లియోగ్లోబల్ సంస్థ ఎండీ లగడపాటి వీరాంజనేయులు (38) తాను టెలిఫోన్ పట్టుకుని పరిశీలిస్తూ.. తీవ్ర విద్యుదఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇంటర్ ఫలితాల్లో 'గురవయ్య' విద్యార్థుల ప్రతిభ

గుంటూరు ఎడ్యుకేషన్: ఇంటర్మీడియెట్ పరీక్ష ఫలితాల్లో మాజేటి గురవయ్య జూనియర్ కళాశాలలో 83 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ మాజేటి వెంకట రామకోటి ముత్యాలు తెలిపారు. శనివారం బ్రాడీపేటలోని కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇంటర్ ఫలితాల్లో సాధించిన ప్రతిభతో కళాశాల కీర్తి, ప్రతిష్టలను ఇనుమడింపచేశారని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మాధవపెద్ది విజయలక్ష్మి మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల కళాశాల చరిత్రలో వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యనభ్యశించి, వివిధ రంగాల్లో స్థిరపడ్డారని తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో ఎ.నిరంజన్‌రెడ్డి 863, జూనియర్ ఎంపీసీలో పి. నాగవరుణ్‌సాయి 362 మార్కులు సాధించినట్లు తెలిపారు. అన్ని సబ్జెక్టుల్లోనూ అత్యధిక శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రూ.1.76 లక్షల నగదు స్వాధీనం

తాడికొండ: తాడికొండ అడ్డరోడ్డు వద్ద పోలీసులు తనిఖీలు చేస్తుండగా రూ.1.76 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ సీహెచ్ ప్రభాకర్ తెలిపారు. గోరంట్ల గ్రామానికి చెందిన దాడి శివబాబు కారులో వెళుతుండగా తనిఖీలు చేయగా ఎలాంటి రసీదులు లేకుండా తరలిస్తున్న నగదును స్వాధీనం చేసుకొని ఐటీ అధికారులకు అప్పగించినట్లు వివరించారు.

అభిమానం ఉరకలెత్తే..



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దిష్టితీసేందుకు గుమ్మడి కాయలతో వచ్చిన మహిళలు



కాజ టోల్‌గేట్ వద్ద సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఘనస్వాగతం పలికేందుకు గజమాలలతో ఎదురు చూస్తున్న నాయకులు కార్యకర్తలు

- మేమంతా సిద్ధం బస్సు యాత్రకు పోటెత్తిన జనం
- ఘనస్వాగతం పలికిన ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ హనుమంతరావు, ఎమ్మెల్యే అభ్యర్థి లావణ్య



గజమాలతో స్వాగతం పలుకుతున్న దృశ్యం

మంగళగిరి: నగరం జనసంద్రంగా మారింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర శనివారం మంగళగిరి వస్తుండడంతో ప్రజలు, అభిమానులు, పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చి స్వాగతం పలికారు. రోడ్డు పొడవునా బారులు తీరారు. కాజ టోల్‌గేట్ వద్ద మంగళగిరి, తాడేపల్లి, దుగ్గిరాల నుంచి వచ్చిన నాయకులు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అక్కడ నుంచి ప్రారంభమైన యాత్ర సీకే కన్వెన్షన్‌కు చేరింది. టోల్‌గేట్ వద్ద ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైఎస్సార్ సీపీ అభ్యర్థి మురుగుడు లావణ్య, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరావు, పట్టణ రూరల్ అధ్యక్షులు ఆకురాతి రాజేష్, మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, తాడేపల్లి పట్టణ రూరల్ అధ్యక్షులు బుర్రముక్క వేణుగోపాలరెడ్డి, మున్నంగి వివేకానందరెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు ఎండీ ఫిరోజ్, దుగ్గగుడి సలహాదారు జక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి(జేపీ), అన్నపురెడ్డి బ్రహ్మానందరెడ్డి, పాటిబండ్ల కృష్ణమూర్తి, కళ్లం రాజశేఖరరెడ్డి, దొంతిరెడ్డి బాలాజీ రెడ్డి, చావలి మురళీకృష్ణ, బొమ్మారెడ్డి సునీత, పాలేటి కృష్ణవేణి, బొమ్మారెడ్డి అజర్ రెడ్డి, జక్కిరెడ్డి కృష్ణారెడ్డి, మిరియాల రాంబాబు, అమరా నాగయ్య, మధు, బిరుదుగడ్డ విజయేంద్రరావు, కూరపాటి సాంబిరెడ్డి, దుగ్గిరాల జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి అరుణ, ఎంపీపీ సంతోష స్వరూపవాణి, దాసరి వీరయ్య, డీవీఆర్, కృష్ణ కిషోర్, ఎస్.రత్నం, సంకె సునీత, మల్లవరపు సుధారాణి, కొల్లి శేషిరెడ్డి పాల్గొన్నారు.

అడుగడుగునా నీరాజనం..

తాడేపల్లిరూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సుయాత్ర శనివారం మంగళగిరి నియోజకవర్గంలోని ప్రవేశించడంతో ముఖ్యమంత్రికి స్వాగతం పలికేందుకు ప్రజలు భారీఎత్తున జాతీయ రహదారిపై పొడవునా బారులు తీరారు. అభిమానులు పూలవర్షం కురిపించారు. తాడేపల్లి బైపాస్‌రోడ్‌లోని పాత టోల్‌గేట్ వద్ద బస్సులో విశ్రాంతి తీసుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాయంత్రం 4.30కు బస్సుయాత్రను ప్రారంభించారు. ఓల్డ్ టోల్ గేటు వద్ద మహిళలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దిష్టి తీసేందుకు వందల సంఖ్యలో గుమ్మడికాయలు పట్టుకుని నిలబడ్డారు. ముఖ్యమంత్రి రాగానే బస్సుకు గుమ్మడికాయ దిష్టితీసి జై జగన్ అంటూ బస్సు వెంట పరుగులు తీశారు. తాడేపల్లి వైఎస్సార్ సీపీ అధ్యక్షులు బుర్రముక్క వేణుగోపాల సోమిరెడ్డి, రూరల్ అధ్యక్షుడు అమరా నాగయ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాకను పురస్కరించుకుని 25 అడుగుల పూలదండను క్రేన్‌కు ఏర్పాటు చేసి బస్సుయాత్రకు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బస్సు యాత్ర ప్రారంభించే సమయానికి జోరున వర్షం పడుతున్నా వర్షాన్ని లెక్కచేయకుండా తమ అభిమాన నాయకుడి కోసం డాన్సులు చేస్తూ కేరింతలు కొట్టారు. సిద్ధం పేరుతో బ్యానర్లు ఏర్పాటు చేసి బెలూన్లు ఎగురవేశారు. ఓల్డ్ గోల్‌గేటు వద్ద నుంచి కనకదుర్గ వారధి వద్దకు 700 మీటర్లు ఉండగా వారధికి చేరుకునే సరికి రెండు గంటల సమయం పట్టింది. బస్సుయాత్ర కనకదుర్గ వారధి వద్దకు వెళ్లగానే పోలీసులు బస్సుయాత్ర వెంబడి వెళుతున్న ద్విచక్రవాహనాలను నిలిపివేయడంతో వాహనాలను పక్కన నిలిపి బస్సువెంట పరుగులు తీశారు. కనకదుర్గ వారధిపై బస్సు ముందు, వెనుక భారీగా ప్రజలు ఉండడంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 30వ ఖానా వద్ద బస్సును ఆపించి బస్సుపైకి ఎక్కి ప్రజలకు అభివాదం చేశారు.

కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఎంటీఎంసీ అధ్యక్షుడు దొంతిరెడ్డి వేమారెడ్డి, జేసీఎస్ గుంటూరు జిల్లా కో ఆర్డినేటర్ ఈదులమూడి డేవిడ్‌రాజు, నియోజకవర్గ కన్వీనర్ మున్నంగి వివేకానందరెడ్డి, తాడేపల్లి టౌన్ కన్వీనర్ దొంతిరెడ్డి రామకృష్ణారెడ్డి, కళ్లం రాజా, మిరియాల రాంబాబు, మేకల సాంబశివరావు, అప్పికట్ల సంపూర్ణ పార్వతి, ప్రకాష్, అనిల్, దాసు, ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

మద్దతు పలికిన సినీనటుడు మహేష్‌బాబు అభిమానులు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బస్సు యాత్ర తాడేపల్లికి రావడంతో తాడేపల్లి పట్టణ రూరల్ పరిధిలోని సినీనటుడు మహేష్‌బాబు అభిమానులు మహేష్‌బాబు చిత్రపటాలతో, వైఎస్సార్ సీపీ జెండాలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బస్సుయాత్రకు మద్దతుగా బైక్ ర్యాలీ నిర్వహించి సందడి చేశారు.

మాంటిస్సోరి పూర్వ విద్యార్థినికి అభినందన



గుంటూరు ఎడ్యుకేషన్: జూనియర్ ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు 464 సాధించిన మాంటిస్సోరి ఇంగ్లిష్ మీడియం స్కూల్ పూర్వ విద్యార్థిని ఎస్. తేజస్వినిని పాఠశాల డైరెక్టర్ కేవీ సెబాస్టియన్, కరస్పాండెంట్ మంజు సెబాస్టియన్ అభినందించారు. లక్ష్మీపురంలోని పాఠశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో సెబాస్టియన్ మాట్లాడుతూ ప్రీ కేజీ నుంచి టెన్త్ వరకు తమ పాఠశాలలోనే చదివిన తేజస్విని టెన్త్‌లో 582 మార్కులు సాధించినట్లు వివరించారు. తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. మంజు సెబాస్టియన్ మాట్లాడుతూ ప్రతిభావంతురాలిగా ఎదిగిన తమ పూర్వ విద్యార్థిని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆశిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆప్‌కు డాక్టర్ సేవకుమార్ రాజీనామా

గుంటూరు మెడికల్: గత దశాబ్ద కాలంగా ఆమ్ ఆద్మీ పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా వివిధ రాష్ట్రస్థాయి పదవులు నిర్వహించిన డాక్టర్ తాతాసేవ కుమార్ ఆమ్‌ఆద్మీ పార్టీకి రాజీనామా చేశారు. ఎన్నికలలో పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పోటీ చేయనందున, తాను తప్పనిసరిగా మూడోసారి పోటీ చేయాలని నిర్ణయించుకున్నందువల్ల పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటివరకు పార్టీ తనకు కల్పించిన అవకాశాలకు ధన్యవాదాలు తెలిపారు. తన రాజకీయ భవిష్యత్తు గురించి త్వరలో ప్రకటిస్తానన్నారు.

వైఎస్సార్ సీపీలో పలువురు చేరిక



పార్టీ గుంటూరు ఎంపీ అభ్యర్థి కిలారి రోశయ్య సమక్షంలో పార్టీలో చేరినవారు

పట్నంబజారు: వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి, పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య నివాసంలో శనివారం స్వర్ణాంధ్రనగర్‌కు చెందిన రవికుమార్, కోబాల్ట్‌పేటకు చెందిన రాజు ఆధ్వర్యంలో వంద మంది వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే రోశయ్య కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈసందర్భంగా రోశయ్య మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధికి ఆకర్షితులై ఆయా పార్టీలకు చెందిన ప్రతి ఒక్కరూ వైఎస్సార్ సీపీలో చేరుతున్నారన్నారు. వైఎస్సార్ సీపీ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో సెయింట్ ఆన్స్ విద్యార్థినుల ప్రతిభ



విద్యార్థినులతో ప్రిన్సిపాల్ సిస్టర్ కులందై ట్రీజా, అధ్యాపకులు

గుంటూరు ఎడ్యుకేషన్: ఇంటర్మీడియెట్ పరీక్షా ఫలితాల్లో ప్రతిభ చూసిన సెయింట్ ఆన్స్ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ కులందై ట్రీజా అభినందించారు. శనివారం అమరావతిరోడ్డులోని కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రథమ సంవత్సరంలో 95 శాతం, ద్వితీయ సంవత్సరంలో 97 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు పేర్కొన్నారు. సీనియర్ బైపీసీలో ఎన్. స్వప్నశ్రీ 983, డి.వరలక్ష్మి 962, మౌనిక 961, ఎంపీసీలో షేక్ సమీరా 972, వి.భవ్యశ్రీ 967, జి.సాయి సుప్రియ 945, సీఈసీలో ఐ.హరివల్లిక 960 మార్కులు సాధించారని తెలిపారు. జూనియర్ ఎంపీసీలో వి.చాతుర్య 458, డి.రమ్య 457, డి.లావణ్య 456. బైపీసీలో టి.జాయిస్ 403, సీఈసీలో ఎం. అక్షయ 450, జి.నికిత 439 మార్కులు పొందినట్లు వివరించారు. ఈసందర్భంగా విద్యార్థినులను సిస్టర్ ట్రీజాతో పాటు అధ్యాపకులు అభినందించారు.

క్రీస్తు నామంతో ప్రశాంత జీవనం

కృపా మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బ్రదర్ మాథ్యూస్



ప్రార్థనలో పాల్గొన్న మంత్రి విడదల రజిని, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు డొక్కా

గుంటూరు రూరల్: క్రీస్తుని నామంలో విజయం కలుగుతుందని కృపా మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బ్రదర్ మాథ్యూస్ తెలిపారు. గత మూడు రోజులుగా నల్లపాడు రోడ్డులో జరుగుతున్న సువార్త ఉజ్జీవ మహాసభలు శనివారం కొనసాగాయి. ఉదయం ప్రత్యేక ప్రార్థనల్లో ముందుగా కృపా మినిస్ట్రీస్ బ్రాంచ్‌లకు చెందిన పాస్టర్లు క్రీస్తుని నామాన్ని ఘనపరుస్తూ స్తుతి గీతాలు ఆలపించారు. బ్రదర్ మాథ్యూస్ క్రీస్తుని సందేశాన్ని భక్తులకు అందిస్తూ ఏసు క్రీస్తు లోకంలోని పాపుల పాపాలను కడిగేందుకు జన్మించాడన్నారు. ఆయన రక్తంతో పాపుల పాపాలను కడగల పవిత్రమై దేవుడు క్రీస్తని తెలిపారు. క్రీస్తుని నమ్మి ఆయన సన్మార్గంలో నడిస్తే ఎటువంటి ఆటంకాలు లేకుండా జీవితం ప్రశాంతంగా సాగుతుందన్నారు. పాస్టర్ బోగి శాంతారావు, వినయ్ మాథ్యూస్‌లు క్రీస్తుని సందేశాన్ని భక్తులకు అందజేశారు. కార్యక్రమంలో 18వ వార్షిక ప్రత్యేక ప్రార్థనల నూతన స్తుతిగీతాలు ఆలపించారు. ఉదయం, సాయంత్రం జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో లక్షలాదిగా క్రీస్తుని భక్తులు పాల్గొన్నారు. ఆదివారం సాయంత్రంతో ప్రత్యేక ప్రార్థనలు ముగుస్తాయని మినిస్ట్రీస్ ప్రతినిధులు తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

పెదకాకాని: గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన పెదకాకాని పోలీసుస్టేషన్ పరిధిలోని మౌర్యబార్ రెస్టారెంట్ వద్ద చోటు చేసుకుంది. గత మూడు రోజులుగా మద్యం సేవిస్తూ హిందీలో మాట్లాడుతున్న వ్యక్తి ఆ ప్రాంతంలో కనిపించారు. శుక్రవారం సాయంత్రం అపస్మారక స్థితిలోకి చేరుకుని మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు వీఆర్వో షేక్ రసూల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెదకాకాని సీఐ కె వీరాస్వామి తెలిపారు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

రూ.2.70 లక్షల విలువైన వెండి స్వాధీనం



లక్ష్మీపురం: గుంటూరు రైల్వే స్టేషన్‌లో నిర్వహించిన తనిఖీల్లో రూ.2.70 లక్షల విలువైన వెండి వస్తువులను జీఆర్పీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రైల్వే జీఆర్పీ సీఐ గంగా వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు రైల్వే స్టేషన్‌లో ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన తనిఖీలలో ప్రయాణికుడు గడ్డం విజయకుమార్ వద్ద 3.2 కిలలో వెండి వస్తువులను పరిశీలించారు. అతడి వద్ద ఎలాంటి రసీదులు, జీఎస్టీ రసీదులు లేకుండా వెండి వస్తువులను తరలిస్తున్నాడు. దీంతో పోలీసులు వెండి వస్తువులను సీజ్ చేసి జీఎస్టీ అధికారులకు అప్పగించారు. ఎన్నికల సమయంలో కచ్చితంగా అనుమతులు ఉండాలని లేని పక్షంలో కేసులు నమోదు చేయడం జరుగుతుందని సీఐ తెలిపారు.

దక్షణాముఖ ఆంజనేయుడికి నాగవల్లీ దళార్చన

ఫిరంగిపురం: మండల కేంద్రంలోని దక్షణాముఖ ఆంజనేయస్వామికి శనివారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయాన్నే స్వామికి అర్చకులు వంశీకృష్ణ పంచామృతాలతో అభిషేకాలు చేశారు. అనంతరం నాగవల్లీ దళాలతో అష్టోత్తర, సహస్రనామ పూజలు నిర్వహించి, భక్తుల గోత్రనామాలతో పూజలు చేశారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మేడికొండూరు: మండల పరిధిలోని భీమినేనివారిపాలెం సమీపంలో శనివారం రాత్రి చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. సీఐ జయకుమార్ తెలిపిన వివరాలు.. సిరిపురం గ్రామానికి చెందిన హరికృష్ణ ద్విచక్ర వాహనంపై గుంటూరు వెళుతున్నాడు. మార్గమధ్యంలో భీమినేనివారిపాలెం సమీపంలో ఉన్న కోల్డ్‌స్టోరేజ్ వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొంది. ప్రమాదంలో హరికృష్ణ ఘటనా స్థలంలో మృతిచెందాడు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. ు అప్పగించినట్లు వివరించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

కృష్ణలంక(విజయవాడతూర్పు): రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన కృష్ణలంక పీఎస్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గుంటూరు నల్లచెరువులో నివసిస్తున్న సయ్యద్ మున్వర్(48) గోనె సంచులు కుడుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆయనకు భార్య నజీమా, ఇద్దరు కుమారులు ఉన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా సయ్యద్ మున్వర్ శుక్రవారం ఉదయం గన్నవరంలోని బంధువుల ఇంటికి వెళ్లాడు. తిరిగి వెళ్లే క్రమంలో రాత్రి 9.30 గంటలకు గన్నవరం నుంచి ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. రాత్రి సుమారు 10 గంటలకు జాతీయ రహదారి మీదుగా బెంజిసర్కిల్ నుంచి వారధి వైపు వెళ్తుండగా రాణిగారితోటలోని గుడ్ మార్నింగ్ హోటల్ సెంటర్‌లో ఫీడర్ రోడ్డు నుంచి నేతాజీ వంతెన వైపు వెళ్లేందుకు జాతీయ రహదారిని దాటుతున్న ఒక వ్యక్తిని మున్వర్ వాహనం ఢీకొట్టింది. ద్విచక్ర వాహనాన్ని అదుపు చేసుకోలేక వాహనంతో పాటు మున్వర్ కింద పడిపోగా తలకు బలమైన గాయమైంది. మున్వర్‌ను స్థానికులు 108 ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి 12 గంటలకు మున్వర్ మృతిచెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పీఓ, ఏపీఓలకు శిక్షణ తరగతులు

నెహ్రూనగర్: సాధారణ ఎన్నికల నేపథ్యంలో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఎన్నికల విధులు కేటాయించబడిన పోలింగ్ ఆఫీసర్(పీఓ), అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్ల(ఏపీఓ)కు ఈ నెల 15,16 తేదీల్లో తొలివిడత ట్రైనింగ్‌ను ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో నిర్వహించనున్నట్లు నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి (ఆర్‌ఓ) కీర్తి చేకూరి శనివారం ఒక ప్రకటనలో తెలియచేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పీఓలు, ఏపీఓలకు సోమ, మంగళవారాల్లో ఏసీ కాలేజీలోని మొదటి అంతస్తు లైబ్రరీ బిల్డింగ్ 4 రూముల్లో రూముకు 62 మంది చొప్పున పీఓ, ఏపీఓలకు చొప్పున ప్రత్యేక మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నామన్నారు. శిక్షణ తరగతులకు హాజరయ్యే వారికోసం రూముల వారీగా ప్రత్యేక టేబుల్స్. సిబ్బందిని కేటాయిస్తూ ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశామన్నారు. అధికారులు తప్పనిసరిగా శిక్షణ తరగతులకు హాజరు కావాలన్నారు. పీఓలకు శిక్షణ సమయంలో పీఓ డైరీ ఇతర మెటీరియల్ శిక్షణ కేంద్రం వద్ద అందజేయడం జరుగుతుందన్నారు. శిక్షణ కేంద్రం వద్ద ఇంజినీరింగ్ అధికారులు విద్యుత్, శిక్షణకు ఎల్.ఈ.డీ టీవీలు, తాగు నీరు వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. పట్టణ ప్రణాళిక విభాగం వారు ఏసీ కాలేజీ ప్రధాన గేటు దగ్గర సమాచార బ్యానర్లను, గేటు నుంచి రూముల వరకు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. శానిటరీ విభాగం వారు రూములు, టాయిలెట్‌లను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.



జడివానలో తడుస్తూనే ప్రయాణం



తాడేపల్లి వద్ద నేషనల్ హైవేపై శనివారం కురుస్తున్న భారీ వర్షం

- సాక్షి ఫొటోగ్రాఫర్, గుంటూరు

బీపీ మండల్ ఆశయ సాధనకు కృషి



బీపీ మండల్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీసీ సంఘాల నాయకులు

గుంటూరు రూరల్: రిజర్వేషన్ల సాధకుడు, బీసీల ఆశాజ్యోతి, మాజీ ముఖ్యమంత్రి బీపీ మండల్ వర్ధంతి సందర్భంగా అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డులోని బీపీ మండల్ విగ్రహం వద్ద డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బీసీ సంఘాల నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. బీపీ మండల్ మనుమడు సూరజ్ మండల్ పాల్గొని నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల వారికి న్యాయం జరగాలంటే విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు ఉండాలని భావించి దేశమంతా తిరిగి బీసీల స్థితిగతులపై అధ్యయనం చేసిన మహనీయుడు బీపీ మండల్ అని తెలిపారు. ఆయన అధ్యయనం చేసి అప్పటి ప్రధానికి నివేదిక ఇచ్చారన్నారు. నాడు ఆయన పోరాట ఫలితం నేడు మనం అనుభవిస్తున్న రిజర్వేషన్లని తెలిపారు. బీపీ మండల్ విగ్రహ కమిటీ కో కన్వీనర్ డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆనాడు బీపీ మండల్ 40 అంశాలను ప్రతిపాదిస్తే వాటిలో కేవలం రెండు అంశాలు మాత్రమే అమలు చేస్తున్నారన్నారు. విద్య, ఉద్యోగ రంగాలలో మాత్రమే సిఫార్సులు అమలు చేస్తున్నారన్నారు. మిగిలిన సిఫార్సులను ఇప్పటి వరకూ ఏ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్‌వలి, భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షుడు బి రామచంద్ర యాదవ్, దాసరి శివకుమార్, వాసు, పేరయ్య, జూపూడి శ్రీనివాసరావు, బత్తుల వీరాస్వామి, ఎన్ రామారావు, ఎన్ రాంబాబు, టి నరశింహారావు, ఏ రామకృష్ణ, ఎమ్ సుబ్బారావు, భగత్ సింగ్, సాంబశివరావు, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.